తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి   వికారాబాద్
సోమవారం
6 ఏప్రిల్ 2026
Follow :





# బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

## ఎమ్మెల్యే కాలే యాదయ్య నివాళి

- చేవెళ్లలో విగ్రహానికి పూలమాలలు
- ప్రజాస్వామ్యం, దళిత ఉద్యమ నేతగా గొప్ప సేవలు
- ఆయన ఆశయాలను కొనసాగించాలి

**చేవెళ్ల, ఏప్రిల్ 5 (జనం సాక్షి):** పార్లమెంటేరియన్, స్వాతంత్ర్య సమరయోధుడు, దళిత ఉద్యమ నేత బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎనలేని సేవలు అందించారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.

ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం తదితర పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అలాగే చేవెళ్ల మండలం రేగడిఘనా పూర్ గ్రామంలో సర్పంచ్ తిప్పని మాధవిరామ్ రెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ విద్యావేత్తగా, సామాజిక వేత్తగా, రాజనీతిజ్ఞుడిగా, ప్రజాస్వామ్య వాదిగా ఖ్యాతి చాటారని తెలిపారు. భారతదేశం నాలుగవ ఉప ప్రధానిగా, కార్మికుల హక్కులు, రైతుల సంక్షేమం, దేశ ఆర్థికాభివృద్ధి, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చివరి శ్వాస వరకు పని చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, దళితుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, బాబు జగ్జీవన్ రామ్‌ను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సమతావెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజ, ఆగి రెడ్డి, శ్రీనివాస్, దయాకర్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి, సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్ గుప్తా, డా. వైభవ్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామస్వామి, ప్రభులింగం, మల్గారి సత్తి రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య తదితరులు పాల్గొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు కూడా ఈ వేడుకల్లో భాగం వహించారు.

కడుమూర్‌లో డాక్టర్ బాబు జాగ్జీవన్ రాం 119వ జయంతి ఘనంగా

## యూత్ సభ్యుల ఆధ్వర్యంలో వేడుకలు

చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి



**పూడూర్ మండలం, ఏప్రిల్ 5 (జనం సాక్షి):** పూడూరు మండలం కడుమూర్ గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధులు, భారత ఉపప్రధాని, దళిత ఉద్యమ నేత డాక్టర్ బాబు జాగ్జీవన్ రాం గారి 119వ జయంతిని జాగ్జీవన్ రాం యూవజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ యూత్ సభ్యులు డాక్టర్ బాబు జాగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ కాంటెస్టెడ్ సర్పంచ్ మంచనపల్లి సురేష్, విద్యార్థి సంఘం నాయకులు రాజేష్ మాట్లాడుతూ, బీహార్ రాష్ట్రం భోజ్‌పూర్ జిల్లా ఛంద్వ గ్రామంలో శోభారామ్, బసంతీదేవి దంపతులకు 1908 ఏప్రిల్ 5న జన్మించిన జాగ్జీవన్ రాం దేశంలోనే అత్యధికంగా దాదాపు 9 సార్లు కేంద్ర మంత్రి పదవులు చేపట్టారని తెలిపారు. ఎలాంటి మచ్చ లేకుండా నిబద్ధతతో పేద, బడుగు, బలహీన వర్గాలైన ఎస్సి, ఎస్టి, బీసీ, మైనారిటీల అభ్యున్నతి కోసం అవిరామంగా కృషి చేసిన మహనీయుడని వారు కొనియాడారు. 1930 నుంచి దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో సక్రియంగా పాల్గొన్న జాగ్జీవన్ రాం సంఘ సంస్కర్తగా కూడా ప్రసిద్ధి చెందారని వివరించారు.

ఈ జయంతి వేడుకల్లో కాంటెస్టెడ్ సర్పంచ్ మంచనపల్లి సురేష్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఖానాపురం రాజేష్, ఎం. వినయ్, కంకంటి అంజయ్య, సయ్యద్ అమ్రేలి, కవేలి రాములు, మంచనపల్లి రమేష్, మంచనపల్లి యాదయ్య, కంకంటి వెంకటేష్, మంచనపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, నాయకులు, వార్డు మెంబర్లు, గ్రామపంచాయతీ వర్కర్లు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ బాబు జాగ్జీవన్ రాం గారికి నివాళులర్పించారు.

## నిరాశ్రయులు, సంచార జాతుల వారికి దుస్తుల పంపిణి

**హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగరంలో రోడ్ల పక్కన, ఫుట్‌పాత్‌లపై జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులు, నిరుపేదలు, సంచార జాతుల వారికి గుర్తించి స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని పాల్గొన్నారు.





## బీజేపీ స్థాపన దివస్ సందర్భంగా ఘనంగా జెండా ఆవిష్కరణ

**రాజేంద్రనగర్,ఏప్రిల్5(జనంసాక్షి) :** భాజపా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బీజేపీ స్థాపన దివస్ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.స్థాపన దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై పార్టీ జెండా ఎగురవేయాలనే కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. పార్టీ బలోపేతం, దేశభక్తి భావన పెంపు లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కిస్మత్‌పూర్, హైదర్ షా కోట్, బండ్లగూడ ప్రాంతాల్లోని పలు డివిజన్ల బూత్‌లలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తమ ఇళ్లపై జెండాలు ఆవిష్కరించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని జెండా ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ బీజేపీ దేశాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తుందని, ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు మహేష్ యాదవ్, ఉపాధ్యక్షులు నరేష్ యాదవ్, సీనియర్ నాయకులు మహాలింగం, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నర్సింగ్ రావు, శ్రీనివాస్, కిస్మత్ పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పవన్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌కు భారతరత్న ప్రకటించాలి

- 119వ జయంతి వేడుకలు ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నివాళులు

**తలకొండపల్లి, ఏప్రిల్ 5 (జనం సాక్షి):** భారత మాజీ ఉపప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, ఆధునిక భారత నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన రాజకీయ దురంధరుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం తలకొండపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోతుగంటి కృష్ణ మాదిగ మాట్లాడుతూ, డా. బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి రాజ్యాంగాన్ని అందిస్తే, ఆ రాజ్యాంగాన్ని ఆమోదించేందుకు చట్టసభల్లో ఉండి పోరాడి సాధించిన ఘనత బాబు జగ్జీవన్ రామ్‌కు దక్కిందని తెలిపారు. దేశానికి సుదీర్ఘంగా 50 సంవత్సరాలు వివిధ శాఖల్లో మంత్రివర్యులుగా సేవలందించి, అనేక చట్టాలు తెచ్చి ప్రజలకు మేలు చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం ఆయనకు భారతరత్న



ప్రకటించి గౌరవించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మి రఘురాములు, మాజీ జడ్పీటీసీ పద్మ నర్సింహం, మాజీ ఉపసర్పంచ్ పోతుగంటి యాదయ్య, మాజీ ఎంపీటీసీ రాములు, మాజీ సర్పంచ్ అనురాధ నరేందర్ గౌడ్, పోతుగంటి శ్రీకాంత్ మాదిగ, సీనియర్ నాయకులు డేవిడ్, పెరుమాండ్ల కృష్ణ, పెరుమాండ్ల రమేష్, పెరుమాండ్ల నారాయణ, మాజీ వార్డు సభ్యులు మల్లేష్, కటికల పాండు యాదవ్, వార్డు సభ్యులు పెరుమాండ్ల మల్లేశ్వరి, జంగయ్య, పోతుగంటి శ్రీశైలం, పెరుమాండ్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

### మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్



**శంకర్ పల్లి, (జనంసాక్షి):** బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శంకర్పల్లి మున్సిపల్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... బాబు జగ్జీవన్ రామ్ స్వతంత్ర సమరయోధుడు ,సంఘసంస్కర్త, రాజకీయంగా ఆయన కార్మిక,వ్యవసాయ, నీటిపారుదలశాఖ మంత్రిగా,మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా కూడా మొత్తంగా 40 ఏళ్ల పాటు దేశానికి ఎన్నో సేవలు అందించారని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్ పర్సన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి, మరియు కౌన్సిలర్స్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## సామాజిక న్యాయానికి అంకితమైన మహానేత బాబు జగ్జీవన్ రామ్

### జక్కిడి రఘువీర్ రెడ్డి



**హయత్ నగర్, (జనంసాక్షి):** స్వాతంత్ర సమరయోధుడు, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేత బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎల్.బి.నగర్ రింగ్ రోడ్డులో ఆయన విగ్రహానికి జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జక్కిడి రఘువీర్ రెడ్డి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఆయన చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, సేవామార్గం మన అందరికీ స్ఫూర్తిదాయకంఅని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కలగాలనే ఆయన ఆశయం నేటికీ మార్గదర్శకంగా నిలుస్తోందని, అలాంటి మహానుభావుని స్మరించుకుంటూ, ఆయన ఆశయ సాధనలో ముందుకు సాగుదామాని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆడాల రమేష్, నరసింహా, యాదగిరి, జయంత్, రాములు, నర్సయ్య, నవీన్, సతీష్, వరుణ్ గౌడ్, సాయి గౌడ్, మణికంట, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్కతల బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా బొడ్డు చిట్టిబాబు ఏకగ్రీవ ఎన్నిక

**మోమిన్ పేట (జనంసాక్షి):** డాక్టర్,బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఎంకతల గ్రామ అధ్యక్షులు బొడ్డు చిట్టిబాబు. ఉపాధ్యక్షులు కట్టెల కార్తీక్, కార్యదర్శి దప్పు శ్రీనివాస్, కోశాధికారి మేతరి విజయ్ కుమార్, మీడియా ఇంచార్జి రామగల మధుకర్, క్రీడా కార్యదర్శి, డబ్బు రమేష్, రామగల ప్రేమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ , కార్యవర్గ సభ్యులు, సూర్యాపేట సతీష్, మేతరి మోహనలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు ఏప్రిల్. 14న జరిగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి స్వామి బ్రహ్మణగా జర పాలని ఎందుకు అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు రాజకీయాలకతీతంగా సహకరించాలని ఆయన సూచించారు.



# ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**ఉప్పల్/హబ్సిగూడ, (జనంసాక్షి):** దళిత, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన మహానేత, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉపప్రధాన మంత్రి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో ఘనంగా వేడుకలు నిర్వహించబడినవి. హబ్సిగూడ, ఎన్టీఆర్ నగర్, మల్లాపూర్ తదితర ప్రాంతాలతో పాటు పరిసర డివిజన్లలో విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టి మహానేత సేవలను స్మరించుకున్నారు. హబ్సిగూడ డివిజన్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కంది శ్రవణ్ రెడ్డి హాజరై, హబ్సిగూడ కూడలి వద్ద ఉన్న అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బాబూ జగ్జీవన్ రామ్ గారి సేవలను కొనియాడుతూ, ఆయన చూపిన మార్గం సమాజానికి దిశానిర్దేశం చేస్తుందని అభిప్రాయపడ్డారు. అలాగే ఉప్పల్ నియోజకవర్గంలో నిర్వహించిన కార్యక్రమాలకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరై మహానేత విగ్రహాలకు పుష్పమాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి బాబూ జగ్జీవన్ రామ్ గారు చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అంటరానితన నిర్మూలనకు, సమానత్వ స్థాపనకు బాబూ జగ్జీవన్ రామ్ గారు చేసిన పోరాటం దేశ చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ సంస్థ స్థాపనలో కీలక పాత్ర పోషించి, పీడిత వర్గాలకు న్యాయం సాధించేందుకు అంకితభావంతో పనిచేసిన మహనీయుడని అభివర్ణించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా, ప్రజాహిత నాయకుడిగా ఆయన సేవలు నేటి తరానికి ఆదర్శమని, యువత ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టుకొని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంది ఆగి రెడ్డి, గన్నారం విజయ్ కుమార్, ధర్మా నాయక్, గణేష్ నాయక్, చింతల బాబురావు, వాసు నాయక్, రాజన్న, జావేద్, విశాల్ కుమార్, టింకు, భాస్కర్, కుమార్, వెంకటేష్, బిక్షపతి, నర్సింగ్ రావు, శివరాజ్ మాదిగ పాల్గొన్నారు. అలాగే బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు చింతల లక్ష్మి నారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ సుద్దాల పూర్ణచందర్, జనరల్ సెక్రటరీ ముత్యాల నవీన్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ గుంటి సాయి కుమార్, సుద్దాల సందీప్ కుమార్, ట్రెజరర్ ఎదుల సాయి కిరణ్, జాయింట్ సెక్రటరీ ముదుగుల చంద్రశేఖర్, నాగులపల్లి చంద్రశేఖర్, పిట్ల రాజలింగం, చింతల జై నారాయణ , ఎగ్జి క్యూటివ్ సభ్యులు గ్యార ఉపేందర్, చెంచుల శ్రీనివాస్, ఉట్ల రవి ప్రసాద్, గ్యార విజయ్ భాస్కర్, చింతల ప్రేమ్ కుమార్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తంగా హబ్సిగూడ -ఉప్పల్ ప్రాంతమంతా జాతీయ భావనలు, సమానత్వ సందేశాలతో నిండిపోగా, మహానేత బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలు మరలా ప్రతిధ్వనించాయి.

# నిరంతరం పేదల పక్షాన పోరాడే సీపీఐ పార్టీ కి చేయూతనివ్వండి

- **ఇంటింటి సీపీఐ కార్యక్రమంలో పిలుపునిచ్చిన**
- **ఆందోజు రవీంద్ర చారి, సామిడి శేఖర్ రెడ్డి**




**హయత్ నగర్, ఏప్రిల్ 05 (జనంసాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఎల్బీనగర్ నియోజకవర్గం లోని మన్సూరాబాద్ డివిజన్‌లో 'పోరాటాల పార్టీకి చేయూతనివ్వండి' అనే నినాదంతో 'ఇంటింటి సీపీఐ' కార్యక్రమాన్ని ఆదివారం డివిజన్ కార్యదర్శి కందుల సుధాకర్ ఆధ్వర్యంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ సామిడి శేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, ప్రజల నుండి విరాళాలు సేకరించి, కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూరేళ్ల కమ్యూనిస్టు ఉద్యమాలకు, పోరాటాలకు ఎప్పుడూ ప్రజా విరాళాలే మూలధనమని వారు గుర్తుచేశారు. ప్రజల మద్దతుతోనే పార్టీ మరింత బలోపేతం అవుతుందని, తద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరింత బలంగా పోరాడుతుందని వారు స్పష్టం చేశారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఏప్రిల్ 5వ తేదీ నుండి 15వ తేదీ వరకు అన్ని డివిజన్ లలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుస్తామని వారు తెలిపారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 7వ తేదీన హైకోర్టు కాలనీ డివిజన్‌లో, 9వ తేదీన లెక్చరర్స్ కాలనీ డివిజన్‌లో పర్యటిస్తామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్, హయత్ నగర్ మండల సహాయ కార్యదర్శి సుజాత, మమత, పద్మ, స్వప్న, జ్యోతి, కృష్ణలీల, గంగాధర్, శ్రీను, గడ్డపాటి యాదయ్య, కట్టి పార్వతి, సుమలత, సీపీఐ నాయకులు, పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# దళిత సోదరులతో కలిసి బాబు జగ్జీవన్ రామ్‌కు

### ఘన నివాళులర్పించిన కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, (జనంసాక్షి):** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు, భారత మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా హయత్ నగర్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, దళిత సోదరులతో కలిసి హయత్ నగర్ లోని బస్టాండ్ వద్ద వారి విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ "డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవని వారు కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ, వారికి సమాన అవకాశాలు కల్పించేందుకు కృషి చేసిన మహాను భావుడు జగ్జీవన్ అని అన్నారు. ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకం గాని లుస్తాయని వారు తెలియజేశారు. మనమంతా ఆయన చూపిన దారిలో నడుస్తూ సమానత్వ, సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, దళిత నాయకులు ఎర్ర రవీందర్, పారంద స్వామి, హయత్ నగర్ మాదిగ సంఘం అధ్యక్షులు చింతపట్ల బాబు, బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, బీజేపీ నాయకులు సంఘీ అశోక్, మర్రి మధు, సూర్య నాయక్, సురేష్ రెడ్డి, బాలు, సుధాకర్, మహేందర్, పారంద శ్రీను, అమల్, విష్ణు, రితిక్, నరేష్, పాల్గొన్నారు.

# చారిత్రాత్మక జన్నత్ అల్-బఖీ పవిత్ర సమాధులను పునర్నిర్మించాలి

- ఈ అంశాన్ని భారత పార్లమెంట్ లో కూడా లేవనెత్తాలి
- షియా నాయకుల డిమాండ్

**ముసరాబాద్, (జనంసాక్షి):** సౌదీఅరేబియా, మదీనాలో ఉన్న చరిత్రత్మక పవిత్ర జన్నత్ అల్-బఖీ పవిత్ర సమాధులను పునర్నిర్మించాలని, ఈ అంశాన్ని భారత పార్లమెంట్ లో నూ లేవనెత్తాలని షియా నాయకులు డిమాండ్చేశారు. ఈ మేరకు హైదరాబాద్, ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద అల్ బఖీ ఆర్గనైజేషన్ అధ్వర్యంలో ఆదివారం మదీనా మునవ్వరా లోని జన్నత్ - ఉల్ బకీ లో కూల్చి వేయబడిన అహ్లే- ఎ- బైత్ ప్రవక్త కుటుంబం, సహచరుల సమాధుల పునరుద్ధరణతో పాటుగా సందర్శకులు వారికి నివాళులర్పిం చేందుకు అనుమతించాలని నిరసన వ్యక్తం చేస్తూ సౌదీ అరేబియా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కు పంజాబ్ సోషల్ వర్కర్ సత్పలి సింగ్, మౌలానా జాఫర్, మౌలాన రాజ్ అబ్బాస్, మజీద్ మౌలానా కమ్రాస్, హైదర్, మౌలానా ఫయాజ్ హసస్, షియా నాయకులు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..



మతపరమైన భేదాలకు అతీతంగా సహబాల పట్ల గౌరవం ప్రతి ముస్లింకు ఉంటుందని వారి ప్రవక్త కుటుంబ సభ్యుల అనుచరులు సమాధుల కూల్చివేత ప్రతి ఒక్కరి మతపరమైన భావాలను దెబ్బతీసిందని వారు పేర్కొన్నారు. భారత ప్రభుత్వం తన దౌత్య సంబంధాలను ఉపయోగించి సౌదీ ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని వారు కోరారు. ఈ పవిత్ర స్థలాల పునర్నిర్మానానికి సౌదీ అరేబియా యొక్క విజాన్ 2030 లో భాగంగా చేర్చాలన్నారు. తద్వారా పర్యటక రంగం కూడా అభివృద్ధి చెందుతుందని వారు సూచించారు. ఈ అంశాన్ని భారత పార్లమెంట్లో కూడా లేవనెత్తాలని డిమాండ్ చేశారు.సౌదీ ప్రభుత్వం అనుమతిస్తే సమాధులను పునర్ నిర్మించడానికి అల్ బాకీ ఆర్గనైజేషన్ తరపున తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఈ ధర్నాలో సయ్యద్ అలీ జహిది, మీర్ రాజ్ అలీ, సోహెల్, మీర్జా జావేద్ మహిళాలు, షియా ప్రముఖులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులు అర్పించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**హయత్ నగర్ ఏప్రిల్ 5 (జనంసాక్షి):** బాబు జగ్జీవన్ రామ్ గారి 119వ జయంతిని పురస్కరించుకొని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ఎల్.బి.నగర్‌లోని వారి విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ మహోన్నత వ్యక్తిత్వం కలిగినవారని, వారు బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం తన జీవితాన్ని అర్పించిన మహానుభావులు అని కొనియాడారు. గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, పరిపాలన నిపుణుడు అయిన ఆయన, జాతీయ నాయకుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా పనిచేస్తూ అణగారిన వర్గాల అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారని తెలిపారు. ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆడాల రమేష్, చింతల రవికుమార్, పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబు జాగ్జీవన్ రామ్ జయంతి



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** డాక్టర్ జాగ్జీవన్ రామ్ సేవలను స్మరించుకుని, వారి ఆశయాలను కొనసాగించాలని గోల్కొండ గోషామహల్ జిల్లా ఇన్చార్జ్ వై. శ్రీధర్ పేర్కొన్నారు. ఆదివారం బుద్వేల్‌లో భారత దేశ ప్రముఖ నాయకుడు డాక్టర్ బాబు జాగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు కె. సదానందం, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కె. క్రాంతి పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానీయుడు డాక్టర్ జగ్జీవన్ రామ్

**మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి.**

**మోమిన్ పేట , ఏప్రిల్ 5 (జనంసాక్షి):** అన్నగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం కృషి చేయాల్సిన అవసరం యువతపై ఆధార పడి ఉందని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం దేవరంపల్లి గ్రామంలో సర్పంచ్ అశోక్ తో కలిసి, బిజేఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం మండల కేంద్రంలో మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కోస్గి సురేందర్ తో, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఉద్దాల జయపాల్ ఆధ్వర్యంలోఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు నవభారత నిర్మాత, ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రామ్ సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని ఆయన కొనియాడారు. కుల రైత సమాజం కోసం జీవితాంతం కురిసేసి బడుగు




బలహీన వర్గాలకు ఆదర్శ నాయకుడిగా గెలిచారన్నారు. చిన్నతనం నుంచే సమాజంలో ఉన్న కుల వివక్షతకు, అంటరానితనానికి వ్యతిరేకంగా గల మెత్తిన ఆయన విద్యనే ఆయుధంగా చేసుకొని అన్యాయాలపై పోరాడాడని ఆయన పేర్కొన్నారు. జగ్జీవన్ రామ్ ఆశయాల కనుగుణంగా సమానత్వం ,సోదరభా వం కలిగిన సమాజాన్ని నిర్మించడం ,మనందరి బాధ్యత అని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోమిన్ పేట ఎస్సై, భరత్ భూషణ్, బిజేఆర్ సంఘం వ్యవస్థాపకఅధ్యక్షులు మానయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ప్రేమ్ కుమార్, ఉపాధ్యక్షులు నర్సింలు, బీజేపిదళిత మోర్చా అధ్యక్షులు మల్లేష్, బందయ్య, కళాకారుల జిల్లా అధ్యక్షులు నరసింహులు, కాంగ్రెస్ నాయకులు సుభాష్ గౌడ్, చందు, కొనేంటి సురేష్, ప్రకాష్, పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర యువ కార్యకర్తల సమ్మేళనాన్ని

- జయప్రదం చేయండి ఆర్థికంగా సహకరించండి
- సిపిఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

**హయత్ నగర్, (జనంసాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) యువ కార్యకర్తల రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం మే నెల 9,10,11 తేదీలలో రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ లో నిర్వహించే సమ్మేళనానికి హార్దికంగా, ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మనసురాబాద్‌లోని సహారా ఎస్టేట్ చెరుపల్లి సీతారాములు నివాసంలో ప్రసాద్ కు రసీదు అందజేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ నేటి పాలకులు 33 శాతం ఉన్న పన్నును 25 శాతానికి తగ్గించి, కార్పోరేట్ శక్తులకు స్వర్గం - సామాన్య ప్రజలకు నరకం అనే పద్ధతిలో పాలకవర్గాలు వ్యవహరిస్తున్నాయని, కార్పోరేట్ శక్తులకు



55 లక్షల కోట్లు ముట్టజెప్పింది. సెస్ ద్వారా, జీఎస్టీ పేరుతో డీజిల్ పెట్రోల్ గ్యాస్ నిత్యవసర సరుకులపై అధిక భారాలు మోపుతుందని, ప్రభుత్వం రైతాంగం సంక్షోభం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం రైతులని బలి చేస్తుందని అన్నారు. నేడు నిరుద్యోగ సంక్షోభం తీవ్ర రూపం దాల్చి, భగ్నమైన యువత స్వప్నాలు దిగజారుతున్నాయి. వేతనాల కుదింపుతో ఆధునిక బానిసత్వంలో కార్మికులు ఉన్నారు. భారతదేశాన్ని కొల్లగొడుతున్న కార్పొరేట్లతో ఆదాని, మోడీల బంధం బలపడిందని అన్నారు. అంతులేని అవినీతి విస్తరించిన మాఫియా, తదితర సమస్యలపై నిరంతరం ప్రజలను ఐక్యం చేస్తూ సిపిఎం పార్టీ పోరాడుతుందని పోరాడుతుందని తెలియజేశారు. సిపిఎం. రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చంద్రమోహన్‌లు మాట్లాడుతూ నేడు జిల్లాలో డిండి, శివన్న గూడెం ప్రాజెక్టుల నిర్మాణానికి నిధుల కేటాయింపు కోసం విద్య, వైద్యం, ఇండ్ల స్థలాల సమస్యలపై సిపిఎం రాజీలేని పోరాటం చేస్తూ పేదలకు ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కందుకూరి ఇళ్ల స్థలాలు, అనాధపురం సీలింగ్ భూములు, చేవెళ్ల, మంచాల డబుల్ బెడ్ రూములు, రంగాపూర్ పోడు భూములు కాపాడాలని, సీలింగ్ భూములు, గ్రీన్ఫీల్డ్ రోడ్డు ఫార్మాసిటీ భూములు కోల్పోతున్న రైతుల కోసం 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని, డిమాండ్ చేస్తూ పోరాటాలు ఉధృతం చేస్తున్నామని ఈ పోరాటాల జయప్రదం కొరకు ప్రజలు, యువ కార్యకర్తల సమ్మేళనం జయప్రదం కొరకు విరివిగా విరాళాలు ఇచ్చి హార్దిక, ఆర్థికంగా, సహకరించి యువ కార్యకర్తల సమ్మేళనాన్ని జయప్రదానికి తోడుపడాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈ నరసింహ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కీసర నర్సిరెడ్డి, జంగయ్య, సహారా ఎస్టేట్ అధ్యక్ష, కార్యదర్శులు జానీ బాయ్, నోముల సుదర్శన్ రెడ్డి, సిపిఎం సర్కిల్ కార్యదర్శి సిహెచ్ వెంకన్న, ఆలేటి ఎల్లయ్య, ఎం వీరయ్య, పాల్గొన్నారు.

## మేడిపల్లిలో ఘనంగా జగ్జీవన్ రాం జయంతి

### భారత రత్న ప్రకటించాలని పంగ ప్రణయ్ డిమాండ్



**బోడుప్పల్ (జనంసాక్షి):** ప్రముఖ జాతీయ నాయకుడు బాబు జగ్ జీవన్ రాంకు భారత రత్న ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ నేతలు డిమాండ్ చేశారు. మేడిపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన 119వ జయంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పంగ ప్రణయ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ దేశ నిర్మాణానికి నాంది పలికిన అగ్రశ్రేణి నాయకుల్లో డా.బాబు జగజీవన్ రాం ముఖ్యులని అన్నారు. చిన్న వయస్సు లోనే స్వాతంత్ర్య ఉద్యమాల్లో పాల్గొని జైలు శిక్ష అనుభవించిన ధైర్యవంతుడు అని పేర్కొన్నారు. కులవివక్షకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడి సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన మహానీయుడు అని కొనియాడారు. అలాగే డా.అంబేద్కర్ రూపకల్పన చేసిన రాజ్యాంగ లక్ష్యాలను కార్యరూపం దాల్చడంలో జగజీవన్ రాం పాత్ర విశేషమని అన్నారు. ఆయన చరిత్రను భవిష్యత్ తరాలకు అందించడం ద్వారా నిజమైన నివాళి అర్పించినట్లవుతు ందని తెలిపారు. ఈ జయంతి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మేడిపల్లి మండల అధ్యక్షుడు బండారి సాయి మాదిగ, సీనియర్ బీసీ నాయకులు పాశం రాజు యాదవ్, కటపాక ప్రభాకర్,పంగ రాజు,శివకాంత్,పాశం సత్యం యాదవ్, రామకృష్ణ, నరేష్,శ్రీకాంత్,బి.నవీన్,నవీన్ విరమల్లు,ఉపేందర్, పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**మోమిన్ పేట ఏప్రిల్ 5 (జనంసాక్షి) :** మండల పరిధిలోని మో రంగపల్లి గ్రామంలో డాక్టర్ బిజేఆర్118 జయంతి పురస్కరించుకుని మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బిజేఆర్ అని ఆయన ఆశల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు తమ గ్రామంలో బీజేఆర్ విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకొని త్వరలో పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## నిరుపేదల ఇంటి నిర్మాణాలకు ఉప్పల ట్రస్ట్ చేయూత

- అసంపూర్తి ఇండ్లకు సిమెంటు సామాగ్రి పంపిణీ
- ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,తలకొండపల్లి మాజీ జెడ్పీటీసి ఉప్పల వెంకటేష్

**తలకొండపల్లి (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చుక్కాపూర్ లోని నిరుపేద కుటుంబాలకు చెందిన ఎర్వోలి యాదమ్మ,కొండ్రి సుజాత,కాలూరి యాదమ్మ,దరువుల మంజుల ఇండ్ల నిర్మాణాలకు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ చేయూతనందించారు. ఆదివారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ తరఫున అసంపూర్తిగా ఉన్న ఇంటి నిర్మాణాలకు చుక్కాపూర్ సర్పంచ్ మాకం విరేశలింగం,ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సిమెంట్ సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని పేద ప్రజలను అన్ని విధాల ఆదుకోవడమే ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆశయం అని తెలిపారు. నిరుపేదల ఇండ్ల నిర్మాణంతోపాటు విద్యార్థుల ఉన్నత చదువులకు ట్రస్ట్ తరపున సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చుక్కాపూర్ సర్పంచ్ మాకం వీరేశలింగం,ఉప సర్పంచ్ లగ్నమోని లావణ్య శ్రీను,వార్డు సభ్యులు మల్లేష్,గ్రామ కమిటీ రైతు అధ్యక్షుడు గుమ్మకొండ మల్లారెడ్డి, పాల్గొన్నారు.



## నర్కూడలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

### మహేష్ యాదవ్‌కు అధ్యక్ష బాధ్యతలు



**శంషాబాద్, ఏప్రిల్5(జనంసాక్షి):** నర్కూడ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నూతన గ్రామ కమిటీ ని ఆదివారం మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి చేతుల మీదుగా గ్రామ కమిటీ అధ్యక్షులుగా చౌట మహేష్ యాదవ్ నియామక పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్, శంషాబాద్ మండల్ మాజీ జడ్పీటీసి బుర్కుంట సతీష్, మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ రాజశేఖర్ గౌడ్ పాల్గొన్నారు. నూతన కమిటి లో ఉపాధ్యక్షులుగా లింగం శ్రీశైలం, మంకాల వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శులు గా చెంగలి సాయికృష్ణ, కోశాధికారి కూరగాయల కృష్ణ,యువజన విభాగం అధ్యక్షుడు ఉదయ్ గౌడ్,ఉపాధ్యక్షులు గా సంతపురి రఘు, బీసీ సెల్ అధ్యక్షుడు గాజుల సతీష్, ఉపాధ్యక్షులుగొ బూర్కుంట రాకేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎంఏ భారీ, ఉపాధ్యక్షుడు హర్షద్ మీర్జా, ప్రధాన కార్యదర్శి ఎండీ కమరుద్దీన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఉపాధ్యక్షుడు సుధాకర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని, పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బూర్కుంట మహేష్, గడ్డి జ్ఞానేశ్వర్, పులిమామిడి శ్రీనివాస్, పల్లె దేవేందర్, కొండ అరవింద్, రామారావు, నీరటి ఎన్.ఎస్. రాజు పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డితో బీఎస్ఆర్



**తాండూరు (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు రాజ్యసభసభ్యులు నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్బిఓఎల్ సీఈఓ బియ్యని శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. పెద్దల సభలో అడుగుపెట్టిన వేం నరేందర్ రెడ్డిని శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సమావేశంలో తాండూరు అభివృద్ధి ,రాజకీయ అంశాలపై చర్చించారు.

### బాబు జగ్జీవన్ రామ్

## ఆశయాలను కొనసాగించాలి

### ఎమ్మార్పీ ఎస్ సీనియర్ నాయకులు పెద్దోళ్ల ఆనంద్ కుమార్ మాదిగ

**తాండూరు (జనంసాక్షి):** బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలని ఎమ్మార్పీ ఎస్ సీనియర్ నాయకులు పెద్దోళ్ల ఆనంద్ కుమార్ మాదిగ పేర్కొన్నారు. భారతదేశ తొలి. దళిత ఉప ప్రధాని సమతా వాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీ ఎస్ సీనియర్ నాయకులు పెద్దోళ్ల ఆనంద్ కుమార్ మాదిగ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు. గొప్ప సంఘ. సంస్కర్త పార్లమెంటులో 40 సంవత్సరాలు అనేక కీలక పదవులు పొంది భారతవానికి విశేష సేవలు అందించారు. ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ మనం కూడా ఆయనను స్ఫూర్తిగా తీసుకొని. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను కొనసాగించాలని. పెద్దోళ్ల ఆనంద్ కుమార్ పిలుపుని చ్చారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎన్ యాదప్ప బి లాలప్ప పి శ్రీనివాస్. ,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## మజ్జిగ పంపిణీ



**మల్కాజిగిరి ఏప్రిల్ 5(జనంసాక్షి):** ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలకు వేసవి తాపం నుండి ఉపశమనం కలిగించేందుకు మౌలాలి డివిజన్ పరిధిలోని సుధా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఓల్డ్ సఫిల్గుడా ప్రధాన రహదారిపై మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు అప్పారావు మాట్లాడుతూ, ఎండలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో బాటసారుల దాహం తీర్చేందుకు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అసోసియేషన్ తరపున ప్రతిరోజూ మంచినీటి సౌకర్యంతో పాటు, ప్రతి ఆదివారం ప్రత్యేకంగా మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొని వాహనదారులకు, బాటసారులకు మజ్జిగను అందజేశారు. కార్యక్రమంలో కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్థివా దేహానికి నీవాళ్ళు

### దోమ నమస్తేతెలంగాణ రిపోర్టార్ కు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**దోమ ఏప్రిల్ 04 (జనంసాక్షి):** దోమ మండల నమస్తే తెలంగాణ రిపోర్టార్ జోగు నర్సిములు తండ్రి జోగు చిన్న భీమయ్య శనివారం మధ్యాహ్నం మరణించడం జరిగింది. విషయం తెలుసుకొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పార్థివా దేహానికి నీవాళ్ళు అర్పించి రిపోర్టార్ నర్సిములు, కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి మల్లేషం, మండల అధ్యక్షులు గోపాల్ గౌడ్, మాజీ ఎంపిటిసి విజయఆంజనేయులు, ఉపసర్పంచులు కరణం శ్రీకాంత్ రావు, బుగ్గయ్య, గ్రామ అధ్యక్షులు రుక్మయ్య గౌడ్,బాలయ్య,ఐనపూర్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మేము ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాం

### వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి



**హయత్ నగర్, ఏప్రిల్ 5 (జనంసాక్షి):** వనస్థలిపురం సబ్ డివిజన్ పరిధిలోని వనస్థలిపురం, హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ల సరిహద్దు కాలనీలలో వనస్థలిపురం ఏసీపి కాశిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం వాహనాల తనిఖీలను చేపట్టారు. ఈ సందర్భంగా కాశిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు పోలీసులు స్నేహపూర్వకంగా ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని వారు తెలిపారు. నేడు యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, పిల్లల విషయంలో జాగ్రత్తగా ఉండాలని వారు సూచించారు. మారుమూల కాలనీలైన సామ నగర్, ముదిరాజ్ కాలనీ, సాయి నగర్ కాలనీ, తదితర కాలనీలలో సిబ్బందితో కలిసి వారు తిరిగి, ప్రజలకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ ఎస్ హెచ్ ఓ పి నాగరాజు గౌడ్, వనస్థలిపురం ఎస్ హెచ్ ఓ ఎస్ రవిబాబు, సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఘనమైన ఈస్టర్ పండుగ

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య
- కనకమామిడిలో ఈస్టర్ సూర్యోదయ ప్రార్థనల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



**మొయినాబాద్, ఏప్రిల్ 05, (జనంసాక్షి):** ఈస్టర్ ఓ జయధ్వని ఈస్టర్ ఆశాల హారం ప్రతి హృదయంలో వికసించిన ప్రేమ పరిమళం అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, కనకమామిడి సర్పంచ్ శ్రీదివ్య మురళీధర్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని కనకమామిడి జాతీయ రహదారి పక్కన గల ప్రార్థన కొండ చర్చిలో నిర్వహించిన ఈస్టర్ సూర్యోదయ ఆరాధన ప్రార్థనల్లో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, కనకమామిడి సర్పంచ్ శ్రీదివ్యమురళీధర్‌రెడ్డిలు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యేసుక్రీస్తుత్యాగం, ప్రేమ, క్షమాభావం వంటి మహోత్కరమైనవని అన్నారు. క్రీస్తు సందేశాలు ప్రతి మనిషి జీవితానికి మార్గదర్శకంగా నిలిచాయని ఆకాంక్షించారు. సమాజంలో శాంతి, సౌహార్ధం, పరస్పర గౌరవం పెంపొందించేందుకు ఈస్టర్ పండుగ ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని సూచించారు. ప్రతి ఒక్కరు పరస్పరం సహకారం సేవాభావంతో సహాయ సహకారాలు అందించుకోవాలని తెలిపారు. ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. మరణంలో నుంచి జీవంలోకి వచ్చిన రోజునే ఈస్టర్ పండుగ భక్తులు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీదివ్యమురళీధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఎం.ఎస్.రత్నం, పాస్టర్, భక్తులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ డా.రంజిత్ రెడ్డిని

## పరామర్శించిన బిఎస్ఆర్



**తాండూరు (జనంసాక్షి):** ఇటీవల కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి మాతృమూర్తి స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న బిఎస్ ఆర్ ఆదివారం మాజీ ఎంపీ డా. రంజిత్ రెడ్డినివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఆత్మీయంగా కలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు.బుయ్యని శ్రీనివాస్ రెడ్డి తో పాటు అబ్దుల్ రావూఫ్,మక్సూద్ ఉన్నారు.

## దేవరయాంజాల్‌లో జగ్జీవన్ రాం జయంతి వేడుకలు

**శామీర్ పేట్, (జనంసాక్షి):** అట్టడుగు కుటుంబంలో జన్మించి అత్యున్నత స్థానానికి ఎదిగిన మహానేత జగ్జీవన్ రాం అని జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రాం 119వ జయంతి సందర్భంగా మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలోని శామీర్‌పేట్ డివిజన్ దేవరయాంజాల్‌లో జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి సహ కారంతో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,ఎమ్మార్పీఎస్ నాయకులు, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు బంగారిగళ్ళ శంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ.. జగ్జీవన్ రాం దేశంలో అనేక కీలక శాఖల్లో బాధ్యతలు నిర్వహిస్తూ పేద,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని పేర్కొన్నారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో జాతీయ కళా మండలి అధ్యక్షులు యన్.వై. అశోక్,మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్,మాజీ ఉప సర్పంచ్ తిరుపతి శంకర్ గౌడ్,శ్రీ సీతారామ స్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ పేందం లక్ష్మీనారాయణ, మాజీ ధర్మకర్తలు పట్నం నర్సింహారెడ్డి, నానిగళ్ళ హరిగోపాల్, మిర్యాలకర్ సాయి కుమార్, సుతారిగుడెం దుర్గ య్య, ఈరగళ్ళ మహేందర్ కళాకారులు, పాల్గొన్నారు.



# పేదల ఇండ్ల నిర్మాణానికి చేయూతనిస్తాం

చీపునుంతల సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ



**తలకొండపల్లి (జనంసాక్షి):** గ్రామంలోని నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేస్తామని సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ అన్నారు.ఆదివారం మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో మలే రవీందర్ రెడ్డి సహకారంతో గ్రామానికి చెందిన నిరుపేదలు కుర్ర పోచమ్మ,బత్తుల లక్ష్మీదేవి, లకు చెందిన అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణానికి కావలసిన సిమెంటు సామాగ్రిని స్థానిక సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షు లు రామచద్రారెడ్డి,నాయకులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ప్రతీ పేద కుటుంబానికి అండగా ఉంటుందని,గ్రామంలోని పేదవారిని ఆదుకోవడమే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు.ఇంకా గ్రామంలో అసంపూర్తిగా ఉన్న నిరుపేదల ఇండ్ల నిర్మాణానికి కావలసిన సామాగ్రిని అందించేందుకు ప్రయత్ని స్తామన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్రాజీ రెడ్డి,మాజీ సర్పంచ్ బండి రఘుపతి,వార్డు సభ్యులు అంజమ్మ,శారదా,గ్రామ ఎస్సి సెల్ అధ్యక్షులు గోస్కె శ్రీశైలం,నాయకులు పెంటయ్య,శ్యామ్ లాల్,బత్తుల శ్రీశైలం, రామచంద్రయ్య,శంకర్జీ,రామస్వామి,లక్ష్మయ్య, పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

**రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్**



**తలకొండపల్లి (జనంసాక్షి):** వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద తలకొండపల్లి సర్పంచ్,మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కటికల శేఖర్ యాదవ్ తన సొంత నిధులతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ ఉప్పల వెంకటేష్,పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన సర్పంచ్ శేఖర్ యాదవ్,ను అభినందించారు.చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు.ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్,మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహా,మాజీ సర్పంచులు లలిత జ్యోతయ్య,గోపాల్ నాయక్,జంగారెడ్డిపల్లి సర్పంచ్ మల్లేష్,నాయకులు జగతయ్య, పాండు, మల్లేష్,గ్రామ పెద్దలు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లి ఒడిలో ...పేకాట ఆడుతున్న

## ఆరుగురు వ్యక్తులు అదుపులోకి.
## రూ.3,050 నగదు స్వాదినం.

**తాండూరు ఎప్రిల్ 5(జనంసాక్షి):** పాఠాలు నేర్చు కునే పాఠశాలలో ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. ఆదివారం తాండూరు పట్టణంలోని మాణిక్ నగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పేకాట ఆడు తున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో బండి శ్యామ్, చందర్, నస్కంటి నరసిం హులు, ఆలంపల్లి రాము, తిరుపతి అనే వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దగ్గర నుండి 3,050 రూపాయలను స్వాధీ నం చేసుకొని తాండూరు పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చట్ట విరుద్ధమైన పనులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తామని తెలిపారు.



# నక్కలపల్లిలో మల్లన్న బోనాల సంబరాలు

పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్



**మొయినాబాద్, ఏప్రిల్ 05, (జనంసాక్షి):** భక్తి భావం కలిగి ఉత్సవాలను అందరు కలిసి నిర్వహించుకున్నప్పుడే ఆ ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతాయని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ అన్నారు. ఆదివారం మండల వరిధిలోని నక్కలవల్లి గ్రామంలో మల్లన్న బోనాల ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పుల దరువులు, పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో గ్రామంలో మల్లన్న నామస్మరనతో మారుమోగింది. ఈ సందర్భంగా మహిళలు బోనాలను ఎత్తుకోని స్వామి వారికి నైవేధ్యం సమర్పించారు. అనంతరం శివసత్తులు, భక్తులు అగ్నిగుండాలు తొక్కారు. ఈ ఉత్సవాల్లో పాల్గొన్న టీవీ సీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వండుగలను అందరు కలిసి నిర్వహించుకున్నప్పుడే ఎంతో ఆనందంగా సంతోషంగా ఉంటాయన్నారు. నేటికి గ్రామాలలో బోనాల ఉత్సవాలను పురాతన కాలం మాదిరిగా జరువుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నక్కలవల్లిలో బోనాల ర్యాలీలో శివసత్తుల పూనకాలు ఎంతో ఆకర్షనీయంగా నిలిచాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్కలవల్లి సర్పంచ్ మంగళారం యాదయ్య, ఉపసర్పంచ్ నిరంజన్గాడ్, గ్రామస్తులు, వివిధ గ్రామాల ప్రజలు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా బోదాస్ రవి జన్మదిన వేడుకలు



**కాప్రా, (జనంసాక్షి) :** మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ కు చెందిన టిఆర్ఎస్ కాప్రా సర్కిల్ యూత్ నాయకుడు, వడ్డెర సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బోదాస్ రవి జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు కార్యకర్తలు మధ్యన ఆదివారం ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు ప్రభుదాస్ గొల్లూరి అంజయ్య హాజరై బోదాస్ రవిని శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పీట్ల శ్రీధర్ రాష్ట్ర అధ్యక్షులు వల్ల శివకుమార్ రూపని లోకనాథం గ్రేటర్ మహిళ అధ్యక్షురాలు ధనలక్ష్మి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు , అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి

## సందర్భంగా ఘన నివాళులు

**దోమ ఏప్రిల్ 04 (జనంసాక్షి):** సమాజంలో అనగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘసంస్కర్త స్వతంత్ర సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారికి మోత్కూరు గ్రామ సర్పంచ్ కొత్త పేట ఆనంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామకృష్ణ ద నేశ్వర్, రిపోర్టర్ సురేష్, గోపాల్, ఎర్ర సారంగి, గట్టు రాజు, కైసార్, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు..

